ఇంటి నుంచే ఓటు !

దివ్యాంగులు, వయోవృద్ధులకు సౌలభ్యం

- పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసే అవకాశం
- తొలిసారి అమలు చేసిన ఈసీ
- జిల్లాలో 1,634 మంది దరఖాస్తు
- ప్రత్యేక బృందాలతో మూడు రోజుల పాటు ఓటింగ్ ప్రక్రియ
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్



తల్లాడ: అన్నారుగూడెంలో ఓటు వేస్తున్న దివ్యాంగుడు



మల్లవరంలో దివ్యాంగుడు నాగరాజుకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తల్లాడ: దివ్యాంగులు, వయోవృద్ధులు(80 ఏళ్లు దాటిన వారు)కు ఇంటి వద్దే ఓటింగ్ ప్రక్రియ కొనసాగతోంది. మంగళవారం ప్రారంభమైన ఈ ప్రక్రియ గురువారంతో ముగుస్తుంది. ఖమ్మం జిల్లాలో 1,634 మంది ఇంటి వద్దనే రహస్య ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. తల్లాడ మండలంలో 85 మంది ఇంటి వద్దనే ఓటు వేస్తున్నారు. తొలిసారిగా ఇంటి వద్దనే ఓటు వేసుకొనే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో వయోవృద్ధులు, దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇందు కోసం ప్రత్యేక బృందాలను ఆయా గ్రామాల్లోకి పంపించి బ్యాలెట్ ఓటు ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పిస్తున్నారు. వివిధ ప్రధాన పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలో తహసీల్దార్ పర్యవేక్షణలో ఏఓ ఎండీ.తాజుద్దీన్, ఎన్ఎస్పీ డీఈ శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ అశోక్, ఎంపీడీఓ కె.శ్రీదేవిల ఆధ్వర్యంలో రహస్య ఓటింగ్ జరుగుతుంది.

అదృష్టంగా భావిస్తున్నా..



తొలిసారి ఇంటి వద్దే ఓటు వేయడం అదృష్టంగా ఉంది. మా లాంటి దివ్యాంగులు పోలింగ్ భూత్‌లకు వెళ్లి గంటల కొద్ది వేచి ఉండకుండా ఎన్నికల బృందం ఇంటికే వచ్చి ఓటు వేసే అవకాశం కల్పించింది. సమయం ఆదాతో పాటు మా లాంటి వాళ్లకు ఎంతో సౌలభ్యంగా ఉంది.

– పుట్టా రాజేష్, దివ్యాంగుడు, అన్నారుగూడెం

ఇది ఎప్పటికీ కొనసాగాలి..



ఇంటి వద్దనే రహస్య ఓటింగ్ పద్ధతి ఎప్పటికీ కొనసాగాలి. ప్రధమంగా ప్రవేశపెట్టిన ఈ పద్ధతిని ఇక నుంచి ప్రతీ ఎన్నికల్లో కొనసాగించాలి. ఓటుకున్న విలువను గుర్తించి ఎన్నికల సంఘం ఇలాంటి ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు.

– పదాల వెంకటేశ్వర్లు, దివ్యాంగుడు, బాలపేట

ఇంత మంచి పద్ధతి చూడలేదు..



నాకు 80 ఏళ్లు వచ్చినవి. మునుపెన్నడూ ఇలా ఇంటికే వచ్చి బ్యాలెట్ ఇచ్చి ఓటేసే పద్ధతి నేను చూడలేదు. ఈ రోజున మా ఇంటికి వచ్చి ఓటేయించడం ఆనందంగా ఉంది. నడవలేని మాలాంటి వృద్ధుల కోసం ఎన్నికల బృందం వచ్చి ఓటే వేసే అవకాశం కల్పించడం కలగానే ఉంది.

– పదాల దుర్గమ్మ, అన్నారుగూడెం

చాలా ఆనందంగా ఉంది..



పోలింగ్ భూత్‌ల వద్ద నిలబడలేని మాకు ఎన్నికల అధికారులు ఇంటికి వచ్చి ఓటేయాలని బ్యాలెట్ ఇవ్వడం ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకొనేందుకు ఈ పద్ధతి ఉపయోగపడుతుంది.

– గొడ్ల లక్ష్మి, అన్నారుగూడెం

ఒకరి సాయం కావాల్సి వచ్చేది..



ఇంతకు ముందు పోలింగ్ భూత్‌లకెళ్లి ఓటేయాలంటే కుటుంబ సభ్యుల సాయం తీసుకునేదాన్ని. ఇప్పుడు వారి సహాయం లేకుండానే అధికారులు నేరుగా మా వద్దకు వచ్చి ఓట్లేయించడం మంచి పరిణామం. మునుముందు ఈ ప్రక్రియ ఇలానే కొనసాగాలని కోరుతున్నా.

– కందుల రాములమ్మ, అన్నారుగూడెం

అభివృద్ధి చేశా.. ఆదరించండి



పెనుబల్లి: ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



కల్లూరురూరల్: సండ్ర తనయుల ప్రచారం

పెనుబల్లి: బీఆర్ఎస్ పాలనలో సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, రెండో సారి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పెనుబల్లి మండలంలోని కొత్తలంకపల్లి, పాతలంకపల్లి, మండాలపాడు, చౌడవరం, ఏరుగట్ల, రామచంద్రాపురం, భవన్నపాలెం, పీఎస్ పురం, ఉప్పలచెలక, లింగగూడెం గ్రామాల్లో పర్యటించారు. గ్రామా గ్రామాన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సండ్రకు ఎదురేగి డప్పు వాయిద్యాలు, మేళతాళాలు, పూల జల్లులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఎంతోమంది వస్తూ ఉంటారు.. పోతూ ఉంటారు వారి మాయ మాటలకు, ప్రలోభాలకు లొంగొద్దని, రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలంతా నన్ను ఇంతకాలం మీ ఇంట్లో వాడిగా ఆదరించారని, మీ మేలు ఎన్నటికీ మరువలేనన్నారు. కారు గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీపీ లక్కినేని అలేఖ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సండ్ర తనయుల ప్రచారం..

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్లలో సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర విజయాన్ని కాంక్షిస్తూ సండ్ర తనయులు సండ్ర బార్గవ్ తేజలు విస్తృత ప్రచారం చేపట్టారు. సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రసాద్, వెంకటేశ్వరావు, ప్రసాద్, శ్రీనివాసరావు, రవి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రామారావు, వెంకటేశ్వర్లు, సురేష్, బాబురావు, వినోద్ పాల్గొన్నారు.

ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి కృషి



సత్తుపల్లి: ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారధిరెడ్డి

సత్తుపల్లి: ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాజ్యసభ సభ్యుడు పార్థసారధిరెడ్డి వెల్లడించారు. సత్తుపల్లిలో బుధవారం జరిగిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ముస్లింలకు సముచిత స్థానం కల్పించారని, షాదీ ముబారక్‌తో ముస్లిం యువతుల వివాహాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత వ్యక్తినైన తనను రాజ్యసభ సభ్యుడిగా నియమించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఎక్కడా మతకల్లోలాలు లేకుండా పరిపాలన సాగుతోందని, మసీదుల ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనం ఇస్తున్నారని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని, రూ.వెయ్యి కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఆయనకు తాను అండగా నిలిచి సహకరిస్తానని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ కాలువ పక్కనే ఉన్న మదర్సా మసీదులో సౌకర్యాల కల్పన, కేన్సర్ స్క్రీనింగ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే.రఫీతోపాటు ఎండీ.ముఖరం హుస్సేన్, ఎస్‌కే.మౌలాలీ, అమీర్ జానీ, గఫార్‌ఖాన్, ఎస్‌కే.చాంద్‌పాషా, ఎండీ.అబ్దుల్లా, ఎండీ.దిలావర్‌ఖాన్, సర్దార్, ఎస్‌కే.బుడేన్, ఇమాంవలీ, మదార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి

తల్లాడ: మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణలో మరింత అభివృద్ధి జరుగుతుందని ఎంపీ బండి పార్థసారధిరెడ్డి తెలిపారు. తల్లాడ మండలంలోని పలుగ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, మళ్లీ గెలిపిస్తే మరిన్ని పథకాలను అమలవుతాయని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వెంకటవీరయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీలతోపాటు డి.వెంకట్‌లాల్, డి.భద్రరాజు, శీలం శివపార్వతి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, కోటా రెడ్డి, లక్ష్మి, డి.రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

భట్టితోనే మధిర అభివృద్ధి



మధిర: ప్రచారం నిర్వహిస్తున్న మల్లు నందిని విక్రమార్క



ఎర్రుపాలెంలో సమావేశమైన టీడీపీ, కాంగ్రెస్ నాయకులు

మధిర: సీఎల్పీ నేత, మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్కతోనే మధిర అభివృద్ధి సాధ్యమని భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో సీపీఐ, టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా మల్లు నందిని పట్టణంలోని మెయిన్‌రోడ్‌లో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాల వద్ద ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం వీధి వ్యాపారుల జీవితాలు చిందర వందర చేసిందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికై కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను ప్రకటించిందని, పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వీటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భట్టివిక్రమార్కను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

భట్టికి మద్దతుగా టీఎస్, ఓయూ జేఏసీ..

భట్టి విజయాన్ని కాంక్షిస్తూ.. టీఎస్, ఓయూ జేఏసీ నాయకులు మధిర పట్టణంలో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ జేఏసీ అధ్యక్షుడు పూసల రమేష్, ఓయూ జేఏసీ అధ్యక్షుడు సాగబోయిన పాపారావు మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆ వార్డు కౌన్సిలర్ కోనా ధనికుమార్, కాంగ్రెస్, టీడీపీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మల్లాది హనుమంతరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి రవిబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు టీవీ రెడ్డి, విజయ్, కోటేశ్వరావు, శ్రీనివాసరావు, సుచరిత, నవీన్ రెడ్డి, రవి, వనజ, సందీప్, బాలాజీ, వాసు, టీఎస్ జేఏసీ, ఓయూ జేఏసీ నాయకులు రవికుమార్, సురేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, శరత్ కుమార్, ధరావత్ నవీన్, హరి, పాల్గొన్నారు.

భట్టి గెలుపు కోసం కాంగ్రెస్, టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్, టీడీపీ నాయకులు సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించుకున్నారు. భట్టి గెలుపే లక్ష్యంగా ఇరు పార్టీలు సమష్టిగా కృషి చేయాలని ఇరు పార్టీల మండల కమిటీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దోమందుల సామేలుతో పాటు పలువురు నాయకులు నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి, శ్రీనివాసరావు, నర్సింహారావు, రామారావు, శ్రీను పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్

కల్లూరు: 2023–24 విద్యా సంవత్సరం తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం టెన్త్, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా ఈ నెల 29 వరకు అడ్మిషన్లు పొందవచ్చునని విజ్ఞాన్ విద్యానికేతన్ ఏఐ కోఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇదే ఈ విద్యా సంవత్సరానికి చివరి అవకాశం కాబట్టి అడ్మిషన్ పొందదలచిన వారు మరిన్ని వివరాలకు స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్ హైస్కూల్, కల్లూరు, ఏఐ కోఆర్డినేటర్ ఎస్‌కే ఇస్మాయిల్, సెల్ నంబర్లు 9985835115, 7093554882 లను సంప్రదించాలని కోరారు.

25న కల్లూరుకు ప్రియాంక గాంధీ

సత్తుపల్లి: సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 25న కల్లూరులో జరిగే రోడ్‌షోలో ప్రియాంకగాంధీ పాల్గొంటారని కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకాచౌదరి పాల్గొంటారని, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో దివ్యాంగ పిల్లలకు బుధవారం వైద్యసేలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ఫిజియోథెరపీ సేవలందించి, అవసరమైన వారికి పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు అరికొట్ల లలితకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పోలింగ్ కేంద్రాలు పరిశీలన

వైరా: ఎన్నికల ఏర్పాట్లకు అధికారులు చకాచకా పూర్తి చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాధారణ ఎన్నికల పరిశీలకుడు కానారామ్ పరిశీలించారు. పాఠశాలలోని ఓ గదిలో ఒకేసారి నలుగురు ఓటు వేసేలా బ్యాలెట్ యూనిట్లు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. గదిలో పూర్తిస్థాయి వెలుతురు వచ్చేలా విద్యుత్ దీపాల అలంకరణ, ఎన్నికల నినాదాలు, ప్రత్యేక రంగులతో తీర్చి దిద్దారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో నియోజకవర్గానికి కేటాయించిన పీఓలు, ఏపీఓలకు ఇస్తున్న శిక్షణను ఆయన పరిశీలించారు. ఆయన వెంట రిటర్నింగ్ అధికారి బి.సత్యప్రసాద్, ఎంఈఓ కె.వెంకటేశ్వర్లు, ఆర్పీ డి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

113 పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగం

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో అసెంబ్లీ వృద్ధులు, వికలాంగుల ఓట్లు నిర్వహణ బుధవారం అధికారులు పూర్తి చేశారు. మండలంలోని మాధాపురం, కట్టకూరు, సీతారాంపురం, మేడేపల్లి, యడవల్లి, యడవల్లిలక్ష్మీపురం, గోకినేపల్లి, వెంకటాపురం, ముదిగొండ, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, ఖానాపురం, పండ్రేగుపల్లి, ముత్తారం, వనంవారికిష్టాపురం, పమ్మి, చిరుమర్రి, మల్లన్నపాలెం, కమలాపురం, గ్రామాల్లో మంచం నుంచి కదలలేని వారు. 85సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగుల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను సేకరించినట్లు తహసీల్దార్ రామారావు తెలిపారు.

జానపాటికి నివాళి



జానపాటి కార్తిక్‌కు నివాళి అర్పిస్తున్న దృశ్యం

కల్లూరురూరల్: మండలంలోని రఘునాధబంజర వాసి అయిన జానపాటి కార్తిక్ ఇటీవల అనారోగ్యంతో చనిపోయాడు. వైరా గొల్లపుడి క్లస్టర్‌లో వ్యవసాయశాఖలో ఔట్‌సోర్సింగ్ ఏఈఓగా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం దశదిన కర్మకు హాజరైన తోటి మిత్రులు కార్తిక్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఈఓల సంఘం కార్తిక్ కుటుంబానికి మట్టి ఖర్చులకు రూ.14,000 వేలు, దశదిన కర్మకు రూ.57,000 వేలు మొత్తం రూ.71,000 వేలు అందజేశారు. నాగుల్‌మీరా, సవర్ణన్‌పాల్, నరేష్, దీపక్‌రెడ్డి, నాగేశ్వరావు, సైదులు, వెంకటనర్సయ్య, హుస్సైన్‌సాహెబ్, నాగరాజు, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజసాయి మందిరంలో అన్నదానం



రాజసాయి మందిరంలో అన్నదానం చేస్తున్న భక్తులు

పెనుబల్లి: వీయంబంజర్ రాజసాయి మందిర వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు జెన్నారెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. మందిరం 24వ వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ వేముల వెంకటేశ్వరరావు, ఆచంటి పుల్లారావు, ఎల్ఆర్‌వీకే దత్తు, సుంకర సత్యనారాయణ, విజయ నర్సింహారెడ్డి, లక్ష్మి, ప్రసాద్, ఆచంటి కిషోర్, శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

వైరారూరల్: మండలంలోని జింకలగూడెం గ్రామానికి చెందిన 30 ముస్లిం కుటుంబాలు బుధవారం ఖమ్మంలో నిర్వహించిన జమితే ఉలుమ సభలో మాజీ మంత్రి, ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీబీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సమక్షంలో సీపీఎం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్. రఫీ, వైరా మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్.మస్తాన్, షేక్.మహ్మద్, నాగుల్ మీరా, అబ్దుల్, రఫీ పాల్గొన్నారు.

మద్యం సీసాలు పట్టివేత

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన మద్యం సీసాలను బుధవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం భారీగా మద్యం సీసాలను ఇంట్లో నిల్వ చేసినట్లు అందిన సమాచారం మేరకు దాడిచేసి సుమారు రూ.61 వేల విలువ చేసే మద్యం సీసాలను పట్టుకుని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

హోరెత్తిన ప్రచారాలు

అందరికీ దళితబంధు అందిస్తాం..

మధిర: ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే మధిర నియోజకవర్గంలో ఉన్న ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు ఇస్తానని మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అన్నారు. బుధవారం మండలంలోని బయ్యారం, అల్లీనగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం రాయపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావుతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, తేళ్ల కొండలరావు, తేళ్ల వాసుదేవరావు, జిల్లేపల్లి బాబురావు, కరివేద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రాగమయి..

కల్లూరురూరల్: సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్టా రాగమయి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు కాంగ్రెస్ గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. మండలంలోని వీఎన్‌తాండ, లింగాల, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, పెద్దకోరుకొండి, పోచవరం, తాళూరు, వెంకటాపురం తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందర్‌రావు, ప్రభాకర్ చౌదరి, సత్యంబాబు, రామకృష్ణ, భాస్కర్‌రావు, సత్యం,మోహన్‌రావు, రమేష్, నేపాల్, చందు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎం అభ్యర్థుల ప్రచారం..

కొణిజర్ల: వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్‌ను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ శ్యామ్ అన్నారు. బుధవారం కొణిజర్ల మండలంలోని పలు గ్రామాల్లో రాందాస్ నాయక్, నాయకులు కాంగ్రెస్ జిల్లా నాయకులు పోట్ల నాగేశ్వరరావు, పోట్ల మాదవి, ఖమ్మం ఎల్‌డీఎం కన్వీనర్ రామారావు, ఎంపీపీ మధు, రోశయ్య, పుల్లయ్య, శ్రీనివాసరావు, సురేష్‌లతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అదే విధంగా సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించాలని కోరుతూ.. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బొంతు రాంబాబు, తాళ్లపల్లి కృష్ణ, కొప్పుల కృష్ణయ్య, చెరుకుమల్లి కుటుంబరావు, తాళ్లపల్లి విజయ, అన్నారపు వెంకటేశ్వర్లు తదితరులు ప్రచారం చేశారు.

కమల్‌రాజ్‌కు పదవీ వ్యామోహం..

మధిర: పదవి వ్యామోహంతోనే లింగాల కమల్‌రాజ్ పూటకు ఒక పార్టీ మారుతున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు ఆరోపించారు. బుధవారం బోడెపూడి భవన్‌లో మధిర సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు, పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు, మద్దాల ప్రభాకర్, రాధాకృష్ణ, మురళి, మధు, నాయుడు శ్రీరాములు, విజయ్ పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి..

ఎర్రుపాలెం: సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఆ పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించగా దివ్వెల వీరయ్య జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు సగ్గుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ హనుమంతరావు, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, రాములు, తదితరులు ఉన్నారు.

పోడు కోసం పోరాడిన వ్యక్తి వీరభద్రంనాయక్ ..

కారేపల్లి: పోడు కోసం పోరాడిన వ్యక్తి భూక్యా వీరభద్రం నాయక్ అని సీపీఎం రాష్ట్ర నాయకుడు మూడ్ శోభన్ అన్నారు. బుధవారం మండలంలోని బాజుమల్లాయిగూడెం గ్రామంలో సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మద్దెల నాగయ్య, యనమనగండ్ల రవి, కొండం వెంకటేశ్వర్లు, మాలోతు రాంకోటి, కొండలరావు, విజయ్, రణధీర్, సైదులు పాల్గొన్నారు.

బీజేపీతోనే ప్రజా సంక్షేమం..

కల్లూరు/తల్లాడ/పెనుబల్లి: దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నంబూరి రామలింగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ.. నాయకులు, కార్యకర్తలు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే వాటిని తెలంగాణాలో అమలు కాకుండా అడ్డుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుతానిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, సత్తుపల్లి అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజు, అసెంబ్లీ పరిశీలకులు వెంకటరామయ్య, మండల అధ్యక్షులు రామకృష్ణ, నాగేశ్వరరావు, పుల్లారావు, తల్లాడ మండల కార్యదర్శిగా కృష్ణారావు, కార్యదర్శి రమేష్, సుధాకర్, మోర్చా అధ్యక్షులు నాగేశ్వరరావు, సతీష్, బీజేపీ మండల అధ్యక్షులు నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి మదుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి రాము, ఎస్టీ మోర్చా అధ్యక్షులు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.